
**అమెరికాపై ఇరాన్ ప్రతీకార దాడి**



ఖతార్, ఇరాక్‌లోని స్థావరాలపై క్షిపణుల వర్షం

అగ్రరాజ్యంపై ఆపరేషన్ 'బెషారత్ ఫతాహ్'

ఇరాన్ దాడులను తిప్పికొట్టామన్న ఖతార్ › 7

సిరియాలో బేస్‌పై ఇరాన్ అనుకూలుర దాడి!


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


పల్లెల్లో నీళ్ల కొరత

**కాలాధన్ ట్రిపుల్!**



38 వేల కోట్లకు చేరిన 'స్విస్' నల్లధనం

నల్లధనాన్ని వెనక్కి తెస్తానన్న ప్రధాని నరేంద్ర మోదీ మాటలు నీటి మూటలే

ఎన్డీయే పాలనలో నల్లధనం సూచీలో ఏకంగా 27 స్థానాలు ఎగబాకిన భారత్

› 8

2015లో దేశ ర్యాంకు 75.. ఇప్పుడు 48


మంగళవారం TUESDAY 24.6.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 సంచిక (Issue): 360 వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


మంగళవారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-54. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి రాత్రి 7-00 వరకు. నక్షత్రం: రోహిణి పగలు 12-54 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-57 నుంచి రాత్రి 7-24 వరకు. రాహుకాలం: పగలు 3-35 నుంచి సాయంత్రం 5-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-22 నుంచి ఉదయం 9-1

## • పంచాయతీలో చెత్త



గత కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీలకు ట్రాక్టర్లను అందిస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటికి డీజిల్ పోయలేని స్థితిలో ఉన్నది. డీజిల్ లేక 20 రోజులుగా చెత్త తీయడం లేదని మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చిప్పల్ తుర్తి గ్రామస్థులు తెలిపారు. సోమవారం మాజీమంత్రి హరీశ్, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు గ్రామానికి వెళ్లగా.. పంచాయతీ కార్యాలయంలో ఇలా చెత్తతో లోడ్ చేసిన ట్రాక్టర్ నిలిపి ఉంచడం కనిపించింది. దీనిపై ఆరా తీస్తే.. అసలు విషయం బయటపడింది. అయితే హరీశ్‌రావు విమర్శల తర్వాత స్పందించిన ప్రభుత్వం.. డీజిల్ బిల్లులు విడుదల చేయడం కాకుండా తన తప్పిదానికి గ్రామ కార్యదర్శికి మెమో జారీ చేయడం గమనార్హం.



'సారూ.. మీ కాళ్లు మొక్కుతం.. తాగడానికి నీళ్లియ్యండి' అంటూ పోలీసుల కాళ్ల మీద పడి గిరిజనులు వేడుకున్న ఘటన సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలో జరిగింది. మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయడంతో నెల రోజులుగా గొంతెండుతున్నదని పేర్కొంటూ ఏడు గ్రామాలకు చెందిన వంద మంది గిరిజనులు ఆందోళనకు దిగారు.

## • గాంధీభవన్‌లో గొర్రెలతో నిరసన



గొల్ల, కురుమలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తమ సామాజిక వర్గానికి క్యాబినెట్‌లో చోటు కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి వినూత్న పద్ధతిలో నిరసన తెలిపింది. సోమవారం ఉదయం గాంధీభవన్‌కు డీసీఎం నిండా గొర్రెలను తీసుకొచ్చి నిరసన చేపట్టారు. క్యాబినెట్‌లో ప్రాతినిధ్యంతోపాటు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. దీంతో గాంధీభవన్ పరిసరాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు రంగంలోకి దిగి గొర్రెలను, ఆందోళనకారులను అక్కడినుంచి తరలించారు.

# రేవంత్ ట్రాప్‌లో క్యాబినెట్



క్యాబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడిస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

## గోదావరి నీళ్ల ధారాదత్తానికే సమాయత్తం!

## బాబుతో చర్చలకు రాష్ట్ర మంత్రివర్గం సంసిద్ధత

## ఏపీ సీఎంకు ఆహ్వానంపై కార్యాచరణకు రెడీ

## 5 గంటల సుదీర్ఘ భేటీలో కొలిక్కిరాని బనకచర్ల!

- తెలంగాణ వాటాకు నష్టం రానివ్వబోమంటూ మీడియాతో మంత్రుల మేకపోతు గాంభీర్యం
- బనకచర్ల బంకను అంటించొద్దన్న పొంగులేటి
- పోరాట కార్యాచరణ ఏమిటన్న ప్రశ్నకు మౌనం
- బీఆర్ఎస్‌ను ఎలా డిఫెండ్ చేద్దామనేదానిపైనే క్యాబినెట్ సమావేశంలో సుదీర్ఘ చర్చ
- రాష్ట్రావిర్భావం నుంచి రాసిన లేఖలు, జరిగిన ఒప్పందాలను బయటకు తీయాలని నిర్ణయం
- కాళేశ్వరానికి మంత్రివర్గం ఆమోదంపై 30లోగా ఘోష్ కమిషన్‌కు వివరాలు ఇచ్చేందుకు సమ్మతి
- ఆర్ఆర్ఆర్– సౌత్ అలైన్‌మెంట్‌కు ఆమోదం
- మున్సిపాలిటీల్లో 316 పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, జూన్ 23 (నమస్తే తెలంగాణ) : 'ఏపీ నిర్మించే బనకచర్ల ప్రాజెక్టుపై కొట్లాడి తీరుతం.. ఈ బనకచర్ల బంక మాకెందుకు? గోదావరి జలాల్లో తెలంగాణ వాటాకు నష్టం రాకుండా ఎంతదాకైనా పోరాడుతం.. తెలంగాణకు దక్కాల్సిన ప్రతి నీటిచుక్క కోసం అన్ని వేదికలపైనా పోరాటం చేస్తం' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సెలవిచ్చారు. సోమవారం సచివాలయంలో క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో కలిసి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. కాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.80 వేల కోట్లతో నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు జరిగే నష్టాన్ని ఎలా నివారిస్తారని, దీనిపై ప్రభుత్వ కార్యాచరణ ఏమిటని విలేకరులు అడిగిన ప్రశ్నలపై పొంగులేటి నీళ్లు నమిలారు. 'ఆ ప్రాజెక్టుపై ఇప్పటికే ఏపీ సర్కారు దూకుడుగా ముందుకు పోతున్నది.. కేంద్రం కూడా సుముఖంగా ఉన్నది.. ఈ పరిస్థితుల్లో తెలంగాణకు ఎలా న్యాయం చేస్తారు?' అని అడిగిన ప్రశ్నలకు నవ్వి ఊరుకున్నారు. ఏపీ చేపట్టే జీబీ లింక్‌పై ఏడాదిన్నరగా జరుగుతున్న పరిణామాలు, కావేరి లింక్ పేరిట కేంద్ర సహకారం, తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్‌లో చర్చ తదితర పరిణామాలపై లోతుగా ఆరా తీస్తే ముఖ్యమంత్రి రేవంత్ ట్రాప్‌లోనే మంత్రివర్గం పడ్డట్టు తెలుస్తున్నది. బనకచర్లపై పైకి చెప్పేది ఒకటి.. లోపల జరిగేది మరోటి అన్నట్టు తెలిసింది. గోదావరి –బనకచర్ల లింక్‌పై కొట్లాడి తీరుతామని మంత్రి చెప్తున్నా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు సమాచారం. గోదావరి వరద జలాలను కేంద్రం నిధులిచ్చే ఇచ్చంపల్లి– నాగార్జున సాగర్ లింక్ ద్వారా పెన్నా బేసిన్‌కు తీసుకువెళ్లే విషయంపై చర్చలకు క్యాబినెట్ సంసిద్ధత వ్యక్తం చేసినట్టు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం సచివాలయంలో దాదాపు 5 గంటల పాటు జరిగిన › 11వ పేజీలో

## స్థానిక ఎన్నికలకు ఇంకెన్ని వాయిదాలు?

రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసిన హైకోర్టు

మళ్లీ మళ్లీ వాయిదా కోరడమేంటి?


2 నెలల టైం అడిగి ఏం చేశారు? › 2

సర్కారు తీరుపై హైకోర్టు అసంతృప్తి

మరో నెల గడువు కోరిన ప్రభుత్వం

తీర్పు వాయిదా వేసిన న్యాయమూర్తి

## ఏపీ బాబూ.. ఏదీ మిగులు?



గోదావరిలో 3 వేల టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయంటూ ఏపీ సీఎం మళ్లీ పాతపాట › 3

అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని నమ్మించే యత్నం

తాజాగా 'ఏడాది పాలన'లోనూ అదే మాట వల్లింపు

మిగులు బూటకమని జలసంఘం తేల్చినా మారని తీరు





Looking to buy a pre-owned BMW? Choose BMW Premium Selection, the most trusted platform for certified pre-owned BMW vehicles. Every single certified used car promises exceptional performance and comes with a host of benefits including:

Customised finance plans · Approved service history · Up to 24 Months Warranty · Optional Zero Maintenance Packages

| MODEL | STATUS | KMS | EMI |
|---|---|---|---|
| BMW X7 xDrive40i M Sport | Unregistered | 6,000 | ₹1,29,999 |
| BMW X5 xDrive30d M Sport | Unregistered | 16,000 | ₹99,999 |
| BMW X3 xDrive20d M Sport | Unregistered | 4,000 | ₹79,999 |
| BMW X1 sDrive18i M Sport | Unregistered | 8,500 | ₹46,999 |
| BMW i7 eDrive50 | Unregistered | 4,000 | ₹2,49,999 |
| BMW i5 M60 | Unregistered | 3,500 | ₹99,999 |
| BMW 740d M Sport | Unregistered | 1,000 | ₹2,49,999 |
| BMW 530Li M Sport Aluminium Satinated | Unregistered | 5,300 | ₹69,999 |
| BMW M340i xDrive | Unregistered | 3,000 | ₹89,999 |
| BMW 320Ld M Sport | Unregistered | 15,000 | ₹59,999 |
| BMW 220d M Sport | Unregistered | 4,200 | ₹45,999 |

**BMW KUN Exclusive**
**Hyderabad** Tel.: +91 95810 12222 Web: www.bmw-kunexclusive-hyderabad.in
**Vijayawada** Tel.: +91 95814 52222
**Vizag** Tel.: +91 79978 12222

KNOW MORE.

*Terms and conditions apply. Offers are subject to change without any prior notice.


# జేసీబీతో తొక్కేస్తమన్నరు!

**60 వేలు వసూలు చేసి బీర్లు, నాటుకోడితో దావత్ చేసుకున్నరు**

**రెండ్రోజులకే వచ్చి బూటుకాళ్లతో తన్ని, నైటీలను చింపిండ్రు**

**భద్రాద్రి జిల్లా కోసగుంపు ఆదివాసీ మహిళల ఏకరువు**

**పేదల భూమిపైకి గద్దలా సర్కారు**

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 23 (నమస్తే తెలంగాణ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఇరవెండి పంచాయతీ కోసగుంపులో పోడు భూముల్లో విత్తనాలు విత్తుతున్న ఆదివాసీ మహిళలపై ఈ నెల 20న అటవీ శాఖ అధికారులు చేసిన దాడి ఘటనకు సంబంధించి మరిన్ని అంశాలు వెలుగులోకి వచ్చాయి. తమను బూటుకాళ్లతో తన్నారని, నైటీలు చింపివేసి అసభ్యకరంగా ప్రవర్తించారని, వారి ప్యాంటు జిప్పులు తీసి చూపించారని, బాలింతలమని చెప్పినా, ఆపరేషన్ చేయించుకున్నామని ప్రాధేయపడినా వదల్లేదని, కనీసం కనికరం కూడా చూపలేదని ఆదివాసీ › 10వ పేజీలో





## ప్రైవేట్ భూమిలో ఇందిరమ్మ ఇండ్లు!

ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో భూమిపూజ

అడ్డొస్తే చంపేస్తామంటూ కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నరు

మంచిర్యాల ప్రజావాణిలో గిరిజన మహిళ ఫిర్యాదు › 10

బాధితురాలికి న్యాయం చేస్తామని కలెక్టర్ దీపక్ హామీ

## పోలీస్ పహారాలో భూసేకరణ

- కొడంగల్ ఎత్తిపోతల కోసం అధికారుల సర్వే › 10
- నిరసనల నేపథ్యంలో బలగాల మోహరింపు


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE · Vencobb CHICKEN

సూచించిన నేటి గ్రుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹76

ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 103 · డ్రస్సడ్ స్కిన్‌తో కిలో 181

రిటైల్ లైవ్ బర్డ్ కిలో 125 · స్కిన్‌లెస్ కిలో 206

Conditions Apply


## వానా.. వానా లేదప్పా..!

- జూన్ ఆఖరుకొచ్చినా కానరాని వర్షాలు
- ఇప్పటికే 42 శాతం లోటు నమోదు
- నిరుడు ఇదే రోజుకు 114 మిల్లీమీటర్లు
- ఇప్పటికి కురిసింది 56.3 మిల్లీమీటర్లే › 10
- 30 జిల్లాల్లో సగటుకన్నా తక్కువగా..

పెండ్లయిన నెలకే

## భర్త హత్య!

**ప్రియుడు, తల్లితో కలిసి కడతేర్చిన యువతి**

**గద్వాలలో 'మేఘాలయ' తరహా కిరాయి హత్య**

**నెల రోజుల్లో లవర్‌కు 2 వేల సార్లు ఫోన్ కాల్** › 11

**చంపి కర్నూల్ జిల్లాలో పారేసిన సుపారీ గ్యాంగ్**